
www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
ఆదివారం, 12 మే 2024 పేజీలు : 4



## అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే
# మళ్లీ పునరావృతం..

- మిత్రపక్షాల ఆధ్వర్యంలో పాల్వంచలో భారీ ర్యాలీ ,రఘురాం రెడ్డి గెలుపుకోసం కథం తొక్కిన జనం....
- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు జిల్లాలో స్థానంలేదు....
- జన ఉత్సహం రఘురాంరెడ్డి విజయోత్సవ ర్యాలీని తలపిస్తోంది ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /అక్షరం న్యూస్ : సీపీఐ, సిపిఎం,టీజేఎస్ బలపరచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పాల్వంచ లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమారుడు హర్ష రెడ్డి భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా జగన్నాధపురం వద్ద పెద్దమతల్లి ఆలయంలో ఎమ్మెల్యే కూనంనేని, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమారుడు హర్ష రెడ్డి, మిత్రపక్షాల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి , అనంతరం మిత్రపక్షాల ఆధ్వర్యంలో పాల్వంచలో బస్టాండ్, రాజీవ్ గాంధీ మార్కెట్, శాస్త్రి రోడ్, అంబేద్కర్ సెంటర్, పాత పాల్వంచ మీదుగా నవభారత సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల్లో

మిగతా2 లో..



2లో..

# సామాజిక న్యాయం

**మహిళా సాధికారతకు పోరాటాలు, ఉద్యమాలతోనే**

- ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్
- విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి
- పార్లమెంట్ ఎన్నికలలో మహిళలు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినిగించుకోవాలి డా.అయేషా సుల్తానా
- వీర నారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సెమినార్
- సామాజిక న్యాయం కల్పనలో ఓటు హక్కు కూడా ఒక ముఖ్యమైన భాగం డా.అయేషా సుల్తాన

మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి చెందటమే కాకుండా పలు పోరాటాలు ఉద్యమాల ద్వారా మాత్రమే సామాజిక న్యాయం సాధించగలరని , తద్వారా తమ సాధికారత నూ ని లుపుకోగలరని ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్, సోషల్ జస్టిస్ జేఏసీ చైర్మన్ ప్రభంజన యాదవ్ , జాతీయ మానవ హక్కులు , న్యాయ కమిషన్ సభ్యు రాలు, జమాతే ఇస్లామీ హింద్ మెంబర్ డాక్టర్ ఆయేషా సుల్తానా అన్నారు . శనివారం ఖమ్మంలోని హెూటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో వీర నారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన " సామాజిక న్యాయ సాధనలో మహిళల పాత్ర " అంశంపై సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్ మాట్లాడుతూ ఆర్యుల రాకతోనే భారత ఉపఖండంలోని మహిళల విలువలు తగ్గి అసమానతలకు గురయ్యారన్నారు. ఇందులో ఆర్య బ్రాహ్మణుల పాత్ర కీలక మన్నారు. ఆర్యుల కన్నా ముందు భారత ఉపఖండంలో మాతృ స్వామిక వ్యవస్థ ఉందని , ఆనాడు మహిళా సాధికారత ఉచ్ఛ దశ ఉండేదని తెలిపారు. నేటి అసమానతలు చేదించి, మహిళలు తిరిగి తమ సాధికారత నిలుపు కోవాలంటే, సామాజిక న్యాయం సాధించాలంటే పోరాటాలు, ఉద్యమాలు చేయాలని , అందుకు తమ ఇంటినుంచి మొదటి అడుగులు వేయాలని పిలుపు ఇచ్చారు.

• ఖమ్మం జిల్లా/ అక్షరం న్యూస్



2లో..

# మందుబాబులకు షాక్!

## వైన్ షాపులు బంద్

**శంకరపట్నం/ కరీంనగర్(అక్షరం న్యూస్ ):** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మందుబాబులకు ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. పోలింగ్ నేపథ్యంలో మూడ్రోజుల పాటు వైన్ షాపులు మూసివేయాలని ఆదేశించింది.అలాగే ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4 కూడా మద్యం షాపులు మూసివేయనున్నారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈసీ ఆదేశించింది. తెలంగాణలో 2 రోజులు లిక్కర్ షాపులు,బార్లు క్లోజ్ అవ్వనున్నాయి.మండిపోతున్న ఎండల్లో కూల్ బీర్‌తో చిల్ అవ్వాలనుకుంటున్న మందుబాబులకు అలెర్ట్.

## పని ప్రదేశాల్లో
# నీడనివ్వని సర్కార్



2లో..




మిత్రులకు, శ్రేయోభిలాషులకు, పాత్రికేయులకు, పాఠకులకు అక్షరం మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు

# మహిళా సాధికారతకు పోరాటాలు, ఉద్యమాలతోనే సామాజిక న్యాయం









(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ ఆయేషా సుల్తానా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో మహిళలు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినిగించుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కల్పనలో ఓటు హక్కు కూడా ఒక ముఖ్యమైన భాగం అన్నారు. విద్య ఉపాధి హార్దిక సామాజిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితే , సామాజిక న్యాయం తో పాటు మహిళా సాధికారత సాధ్యమన్నారు. దేశ సమైక్యత , సమగ్రత , మన రాజ్యాంగం , లౌకికత కాపాడే ప్రగతిశీల ,



ప్రజాస్వామ్య శక్తులకు , వాదులకు ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె వి.కృష్ణారావు , రిటైర్ సీఐ నాగయ్య లు ప్రసంగించగా సమితి అధ్యక్షురాలు భుఖ్య ఉపేంద్ర బాయి , సమితి నాయకులు జ్యోతి కృష్ణవేణి అల్లూరి నాగలక్ష్మి త్రివేణి ఉష పావని శృతి దినకుమారి ధనలక్ష్మి కల్పన స్వరూప రాణి లలిత ఝాన్సీ రాణి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , నాయకులు జగదీష్ , విజయ్ కుమార్ ,రవీందర్ నాయక్ ,వీరన్న నాయక్ , అనిల్ నాయక్ , పాషా ,సురేష్ శ్రీను ,రమేష్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అవల్గవ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇతర పార్టీ నాయకులు



**మద్నూర్ /మే 11 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం అవల్గవ్ గ్రామంలో ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షులు దరస్వర్ సాయిలు తెలిపారు. శనివారం రోజున అవల్గవ్ గ్రామంలో ఏర్పార్చిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాంతారావు రావు పాల్గొన్నారు. ఇతర పార్టీల నుండి భారీ సంఖ్యలో గ్రామస్థులు అన్ని వర్గాల వారు కాంగ్రెస్ పార్టీ కండువా ఎమ్మెల్యే కాంతారావు , కోఆర్డినేటర్ సాయి పటేల్ సమక్షంలో పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కాంతారావు కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానం పలుకుతూ వారిని పార్టీలో చేర్పించారు. అధిక సంఖ్యలో పార్టీలో చేరడం తో అవల్గవ్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఏర్పడటం జరుగుతుంది. గ్రామస్థులు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కాంతారావు కు గజమాల వేసి స్వాగతం పలికారు. సాయి పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షతులై గ్రామస్థులు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ అభివృద్ధి మరియు సేవాలు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సోనియామ్మ బల పర్చిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ కు భారీ మెజారిటీతో గెల్పించి పార్లమెంట్ కు సాగ పంపుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, కోఆర్డినేటర్ సాయి పటేల్, పార్టీ మండల అధ్యక్షులు దరస్వర్ సాయిలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ శాంతేశ్వర్ , మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఒక్క గ్యారంటీని అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.11/ అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇస్తామన్న ఏ ఒక్క గ్యారంటీని అమలు చేయలేదని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పేర్కొన్నారు. బీఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపును కోరుతూ కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డులో నామా నాగేశ్వరరావు గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. గడిచిన పదేళ్ల పాలనలో కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాలను గురించి ఓటర్లకు వివరించారు. గత కేసీఆర్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ,రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ అందించిన ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ చేసారని, కొత్తగూడెం ప్రజల దాహార్తి ని తీర్చేందుకు కిన్నెరసాని తాగునీళ్లు అందించారని ,ప్రజల బాగు కోసం బస్తీ దవాఖాన, ఆసరా పెన్షన్లు కెసిఆర్ హయాంలో అందించారని చెప్పారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 5 నెలల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ఆరోపించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి , బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కు భారీ మెజార్టీ అందించాలని ఓటు అభ్యర్థించారు. ఈ యొక్క కార్యక్రమంలో. ఎండీ ఖాజా భక్ష్, ఎండి గౌస్, షరీఫ్, మైను శమీ, సుందర్ పాసి, రాజు ,కార్తీక్, సత్యనారాయణ, రహీం, యాకూబ్, బాబు జానీ, కుమార్, వార్డు మహిళలు నాయకులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : క్యాతం అశోక్




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే11 / అక్షరం న్యూస్ :** దేశం, రాష్ట్రం భవిష్యత్తు కొరకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని గండిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యమని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పార్టీ గెలుపు ఖాయమన్నారు. శనివారం చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మద్దతుగా నార్సింగి మున్సిపల్ పరిధిలో గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాతం అశోక్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన వస్తుందని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటుందని ఆయన పేర్కొన్నారు. గత పది ఏళ్లలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఇప్పుడు ప్రజలను మభ్య పెట్టేందుకే మళ్లీ ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివారెడ్డి, కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జల్లి వెంకటేష్ ముదిరాజ్, రామేశ్వరం యాదగిరి, కైరం కొండ వినోద్ కుమార్ , కైరం కొండ రాము, వేణు గౌడ్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రదేశాల్లో నీడనివ్వని సర్కార్..

- **కరువు పనిపై అధికారుల పర్యవేక్షణ కరువైంది**
- **సదుపాయాల్లేక విలవిల్లాడుతున్న ఉపాధి కూలీలు**
- **మండు వేసవిలోను తాగునీటీ సరఫరా నిల్**
- **మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ సరేసరి**
- **అందుబాటులో లేని ఫస్ట్ ఎయిడ్ కిట్స్**
- **ఉపాధి హామీ పథకంలో సౌకర్యాలు నిల్**
- **పనిముట్లకు ఇవ్వాల్సిన అలవెన్స్ నిలిపివేత**
- **రోజు వారీ కూలి రెండు వందలు దాటని వైనం**

**మహబూబాబాద్ /గార్ల /మే 11/అక్షరం న్యూస్:** మండు వేసవిలో గ్రామాల్లో ఉపాధి కూలీలు పని ప్రదేశాల్లో సదుపాయలు లేక విలవిల్లాడుతున్నారు. చట్ట ప్రకారం గ్రామీణ కూలీలకు ఉపాధి పనులు కల్పించడమే కాదు, వేసవిలో పని ప్రదేశంలో మజ్జిగ ప్యాకెట్లు, ప్రతి ఉపాధి కార్మికుడికి ప్రతిరోజు తాగునిటీ సదుపాయం లేదా అలవెన్స్, ఎండ వేడిమి తట్టుకునేందుకు షెడ్స్, అనుకోని ప్రమాదాలు జరిగితే మెడికల్ కిట్స్, చిన్న పిల్లల కోసం ఆయాల ఏర్పాటు, కూలీలకు పనిముట్ల కోసం వారానికి రు. 9రూపాయలు చొప్పున అలవెన్స్ అందజేయడం... ఒకప్పుడు ఇవన్నీ ప్రభుత్వం కల్పించేది!కానీ ఇప్పుడు ఆ సౌకర్యాలన్నీ ఆపేశారు. ఉపాధి కూలీల పట్ల కనికరం లేకుండా, కనీస సౌకర్యాలు కల్పించకపోవడమే కాకుండా, కనీసం రోజువారీ కూలి రెండువందలు దాటకపోవడం కూలీలకు ఆందోళన కలిగించే విషయమే.

### ఏజెన్సీ అలవెన్స్ నిలిపివేత..

గతంలో ప్రతి యేటా ఫిబ్రవరి నుండి జూన్ వరకు 20%నుండి 30%వరకు కూలీలకు అదనంగా వేసవి అలవెన్స్ ను అందించే వారని, వేసవి లో నేల గట్టిగ ఉండటం మూలంగా 20%నుండి 30%తక్కువ పనిచేసిన, వారికీ రోజు వారి కూలి తగ్గకుండా అందేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పుడా అలవెన్స్ లను నిలిపివేశారు. ఉపాధి హామీ పథకం నిధులు దారి మళ్ళించడంతో నే ఈ దుస్థితి ఏర్పడిందని, అన్ని మౌళిక వసతుల కల్పనకు ఉపయోగపడిన ఉపాధి హామీ పథకం ఇప్పుడు కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించలేని దినస్థితికి చేరుకుందని కూలీలతో పాటు పలువురు వ్యాఖ్యనిస్తున్నారు.

# మందుబాబులకు షాక్!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో మే 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో.. ఎలాంటి అవాంఛనీయం సంఘటనలు జరగకుండా,వైన్ షాపులు మూసివేయాలని అధికారులు నిర్ణయించారు.మే 13న పోలింగ్ జరగనుండగా ముందు నుంచే షాపులు బంద్ చేయాలని ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా 48 గంటల పాటు మద్యం షాపులతో పాటు అన్ని కల్లు కంపౌండ్‌లను సైతం బంద్ అవ్వనున్నాయి. .

మే 11వ తేదీన శనివారం సాయంత్రం 6 నుంచి గంటల నుంచి రాష్ట్రంలోని అన్ని వైన్ షాపులను బంద్ చేయనున్నారు.తిరిగి మే 13వ తేదీన,పోలింగ్ ముగిసిన అనంతరం సాయంత్రం 6 గంటలకు షాపులు తెరుచుకోనున్నాయి.రాష్ట్రంలో ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు వీలుగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అబ్కారీ శాఖ వెల్లడించింది. ఈ నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చింది.ఓట్ల కౌంటింగ్ రోజు జూన్ 4న కూడా వైన్ షాపులు మూత పడనున్నాయి. ఎన్నికల వేళ మద్యం అక్రమ రవాణా జరిగే అవకాశం ఉండటంతో,ఎక్సైజ్ పోలీసులు నిఘా పెంచారు.ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ చేసినా,అమ్ముతున్నా తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే మళ్లీ పునరావృతం

(మొదటి పేజీ తరువాయి)

పునరావృతమవుతాయని, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు జిల్లాలో స్థానంలేదని, ఈ జన ఉత్సహం చేస్తుంటే రఘురాంరెడ్డి విజయోత్సవ ర్యాలీని తలపిస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, కాంగ్రెస్, సిపిఎం, టీజేఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దేశంలో మత రాజకీయాలకు కాలం చెల్లింది



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.11/ అక్షరం న్యూస్ :** రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను సున్నా స్థానాలకు పరిమితం చేస్తామని, ఈ పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా కొత్తగూడెం తాటిపల్లి రెసిడెన్సీ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. చీకటి మిత్రులైన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు వారి పదేళ్ల పాలనలో దేశానికి, రాష్ట్రానికి చేసిందేమీలేదని, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని సాగనంపింది ప్రజలేనని, బిజెపిని కూడా గద్దెదింపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేయడం, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ప్రతిపక్ష రాజకీయ నాయకులను లొంగదీసుకునే కుట్రలు చేసిందని ,ఇందులో భాగమే ఆప్ మంత్రుల అరెస్టులు అని పేర్కొన్నారు. బీజేపీ పార్టీకి ఇతర రాష్టాల్లో వాళ్ళు అనుకున్న సీట్లు రావనే... తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పై దృష్టి సారించి ఒక వర్గం పై రిజర్వేషన్లు తీసేస్తాం అంటూ మత కల్లోలాలు సృష్టిస్తూ ప్రచారం చేస్తున్నారని ,ఆంధ్రప్రదేశ్ లో సైతం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ను సైతం జేబులో పెట్టుకుని గెలిచేందుకు కుట్రలు చేసిందని ,ఒక్క బీఆర్ఎస్ ఎంపీ గెలిచినా అది బిజెపి ఖాతాలోకి వెళ్తుందని , కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టడం మినహా దేశ ప్రజలకు బిజెపి చేసింది శూన్యమని విమర్శించారు. దేశానికి, దేశ ప్రజలకు పదేళ్లపాలనలో చేసింది, చెప్పుకునేది లేకనే రామజపం వల్లిస్తోందని, అనాదిగా దేశ ప్రజలకు రాముడిపై ఉన్న భక్తికి కొదువలేదని అన్నారు. కుల, మత రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్య, లౌకిక పాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, ఇండియా కూటమి పాలన ప్రస్తుత పరిస్థితిలో దేశాన్ని అవసరమన్నారు. ఖమ్మం పార్లమెంటు స్తానం నుంచి మిత్రపక్షాల మద్దత్తుతో పోటీ చేస్తున్న రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు తథ్యమని, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండో స్థానంకోసం పోటీపడుతున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఇవి చివరి గడియలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను వెతుక్కునే పరిస్థితి ఈ పార్టీదాని, రాష్ట్రంలో పాగా వేసేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకొని తీరతామని అన్నారు. రఘురాం రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ, చంద్రగిరి శ్రీనివాస రావు, అన్నవరపు సత్యనారాయణ, గెడ్డాడు నగేష్, నేరెళ్ల రమేష్, లగడపాటి రమేష్ చాంద్, పల్లపోతు సాయి, రావి రాంబాబు, లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా ఆంజనేయ స్వామి మాలధారణ

**- శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ...**





**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మే 11 అక్షరం న్యూస్:** నర్సంపేట పట్టణంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం దేవాలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాదవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి 21 రోజులో అర్ధ మాలా ధారణ నిర్వహించగా గురుస్వాములు విజయవాడ వాస్తవ్యులు శ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ విచ్చేసి 1300 మాలలు, 21 రోజుల అర్ధమాల మాలాధారణ చేయడం జరిగింది. ఆంజనేయ స్వామి భక్తులకి ఆంజనేయ స్వామి జన్మ రహస్యంతో నియమ నిబంధనలు వివరించరు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని కీర్తిశేషులు బొద్దుల శేషయ్య జ్ఞాపకార్థం ఆలయాన్ని బహుకరించిన బొద్దులా దివాకర్ కుటుంబానికి అభినందనలు తెలుపుతూ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపకులు కీర్తిశేషులు శి %శీ%గిరికొండ రామాంజనేయులు గుప్తా సేవలు రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన సేవరత్నఅవార్డు విశిష్ట దాతలు దాతలు అన్నదాతలు భక్తుల సేవలు గుర్తుచేస్తూ గత 15 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆంజనేయ స్వామి మాల ధరణలో మాలాధర భక్తులకి గత గురువారం నుండి ఆదివారం వరకు మాల ధరించే భక్తులు వినియోగించుకుంటూ ఇప్పటికీ 2000 మంది మాల ధరించిన భక్తులకి ఆలయ సేవ ఉంటుందని అన్నారు. ఆంజనేయ స్వామి నైవేద్యంతో అన్నదానం గొప్పగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బొద్దుల దివాకర్ మాదారపు చంద్రశేఖర్ గుప్తా దొడ్డ రవీందర్ గుప్తా,శ్రీరాం ఈశ్వరయ్య గుప్తా, శ్రీరాముల శంకరయ్య ఇరుకుల్ల వీర లింగం గుప్తా,వజిన పెల్లి వెంకటేశ్వర్లు గుప్తా, పిన్నవ్ రామనాథం గుప్తా, శింగిరికొండ వేణుగోపాల్ గుప్తా భూపతి లక్ష్మీనారాయణ, కొమురయ్య, మల్యాల రాజు ఆకుల ప్రభాకర్ ఆలయ కమిటీ ఆలయ అర్చకులు దేవేష్ మిశ్రా బృందం గురుస్వాములు గండె సంజీవరావు, ఆలయ గుమస్తా రామ్ సర్వేశం, ఆంజనేయ స్వామి మాలాధారులు బంధుమిత్రులతో పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గడ్డం వంశీని గెలిపించాలని బైక్ యాత్ర



**ఓదెల/ పెద్దపల్లి మే 11(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలో గడ్డం వంశీకి మద్దతుగా మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున పలు గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం గ్రామీణ ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ బైరి రవి గౌడ్ సామ శంకర్ నాయకులు ఆకుల మహేందర్ చిన్నస్వామి బోడకుంట శంకర్ చీకట్లో ముండయ్య అంకం రమేష్ రాపర్తి మల్లేష్ నోముల సాగర్ రెడ్డి అంబాల కొమురయ్య డాక్టర్ రాజయ్య చింతం కుమారస్వామి గడిగొప్పుల సంతోష్ తో పాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎంపిటిసిలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# పోలింగ్ సిబ్బంది తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- జిల్లాలో ఐదు 169 సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తింపు?**

**- జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్?**

**- పార్లమెంటు ఎన్నికలను అన్ని ఏర్పాట్లు పూర్తి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.11/ అక్షరం న్యూస్:** జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మరియు మైక్రో అబ్జర్వర్ల తుది దశ ర్యాండమైజేషన్ పూర్తి చేసామని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ సంజయ్ జి కోల్టే పరిశీలనలో ఎన్ ఐ సి వారు రూపొందించిన సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో పోలింగ్ సిబ్బంది తుది దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1105 పోలింగ్ కేంద్రాలకు గాను 1105 బృందాలను కేటాయించడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అదనంగా 20 శాతం సిబ్బందిని కేటాయించామని తెలిపారు. దీనితోపాటుగా మహిళా మరియు యూత్ పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు గాను 225 మంది మైక్రోఅబ్బర్వర్లను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.? జిల్లాలో ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు పోలింగ్జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 11-05-2024 సాయంత్రం 4:00 గంటల వరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. జిల్లాలో కొత్తగూడెం, ఇల్లందు, పినపాక, భద్రాచలం మరియు అశ్వారావుపేట నియోజకవర్గాల్లో 169సమస్య త్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆమె తెలిపారు. జిల్లా లోని అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, రంగా ప్రసాద్ మరియు ఎన్ఐసీడిఐఓ సుశీల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక, లౌకిక ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడదాం

**- మతోన్మాద బిజెపిని దాని మిత్రపక్షాలను ఓడించండి**

**- ప్రజలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా విజ్ఞప్తి**



**జ్యోతి నగర్ మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో పార్టీ పిలుపుమేరకు ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమంలో భాగంగా మండలంలో మరియు ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఈ ఎన్నికలు సాధారణ స్థితిలో జరిగే ఎన్నికలు కాదు. క్లిష్ట పరిస్థితుల్లో అత్యంత ప్రత్యేక పరిస్థితుల్లో జరిగే ఎన్నికలు మన ముందు ఒక కీలకమైన పరీక్షను ఉంచింది. దేశంలో పరిమితమైన బూర్జువా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలా రక్షించుకోవాలా లేదా మనువాదపు పాసిస్ట్ విధానానికి మతోన్మాద నరరూప హింసాకృత్యానికి అధికారం అప్పగించాలా అనేది ప్రజలంతా ఆలోచించాలి. ఈ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపిని ప్రధాన టార్గెట్ గా చేసుకొని ప్రజాసామిక లౌకిక శక్తులు దాన్ని ఓడించాలని కోరుతున్నాం. అలాగే ముక్కోనపు పోటీ ఉన్నచోట ఎవరు బిజెపిని ఓడించగలరు చూసి అంచనా వేసుకొని ఓటు వేయవలసిందిగా కోరుతున్నాం. విప్లవ శక్తులు స్వతంత్రంగా తమ పిలుపులను అమలు చేస్తూ మతోన్మాద పాసిస్తు బిజెపిని తాత్వికంగా రాజకీయంగా నిర్మాణ పరంగా పోరాటం ద్వారా ఎదుర్కొని ఓడించాలని కోరుతున్నాం. ప్రజాసామిక లౌకిక ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడాలని, మతోన్మాద పాసిస్ట్ బిజెపిని దాని మిత్రపక్షాలను ఓడించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. లిఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్ ,గుమ్మడి వెంకన్న, మార్త రాములు, తిగుట్ల రాములు, పెండ్యాల ఓదెలు, నరేష్ కలవల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరించి ఓట్లు అడిగే నైజం మాది కాదు

**-గత పది సంవత్సరాల లో ఎలాంటి అభివృద్ధి లేదు**

**-ఇక్కడ దొంగే వేదాలు వల్లించినట్టు ఉంది**

**- నాగపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 11 అక్షరం న్యూస్ :** గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ప్రజలని నాయకులని మోసం చేస్తూ గడిపిన నాయకులు ఈ రోజు ఎట్లా పడితే అట్లా మాట్లాడుతున్నారు అని నాగేపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. శనివారం రామగిరి మండల నాగేపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో శుక్రవారం ప్రచారంలో భాగంగా నాగేపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు చేసిన వాక్యాల గురించి వారు మాట్లాడారు.ఇక్కడ దొంగే వేదాలు వల్లించినట్టు ఉంది నిన్న మీరు మాట్లాడింది చూస్తే తెలుస్తుందని ఒకవైపు జేఎన్టీయూలో ఉద్యోగాల పేరుతో లక్షలు వసూలు చేసిన చరిత్ర మీదని ఆరోపించారు. నువ్వు ఈ రోజు ప్రచారం ఎట్లా చేస్తారు అంటున్నావు , ఊర్లో ఎలక్షన్ రాంగనే వస్తారు, అవును మేము కచ్చితంగా చెప్తున్నా నువ్వు చెప్పింది నూటికి ముమ్మాటికీ నిజమే ఎలక్షన్ వచ్చిన ప్రతిసారి నేను వస్తా ఎందుకు వస్తా అంటే గ్రామంలో అభివృద్ధి చేయని నాయకులకు ఓట్లు వేయకుండా,ఈ ఊరిని కాపాడడం కోసం కచ్చితంగా ఎక్కడున్నా ఎలక్షన్ టైం కి వచ్చి ఈ నాగేపల్లి ప్రజల్ని మోసపోకుండా నీ చేత నుంచి కాపాడడం కోసం ప్రతి ఎలక్షన్ లో నేను వస్తా ప్రచారం మి లెక్క దౌర్జన్యం చేసి దాడులు చేసి చేసే గుణం మాది కాదు, మా నైజం ఏందీ మర్యాదగా దండం పెట్టి ఓటర్లను ఓటు అడగడం మా నైజం అని అన్నారు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులను గాని కాంగ్రెస్ పార్టీని గురించి గాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని ప్రజలతోనే తగిన గుణపాఠం చెప్పిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు బాబురావు, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫ్రాన్సిస్, గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదానందం, కాంగ్రెస్ యువజన విభాగం యూత్ అధ్యక్షులు సంతోష్, ఎరుకల ప్రదీప్, గ పందుల సోమశంకర్, యాసం శ్రావణ్, భాద్రపు శీను, పుప్పాల సంపత్ పటేల్, వేగోళపు అశోక్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు సట్ల రాజ్ కుమార్ , మాజీ వార్డు సభ్యులు తీగల రవి, ఎర్రం శంకర్, తీగల శ్రీనివాస్, మైలారపు అనిల్, తీగల మల్లేష్, ఎండి ఫయాజ్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# బహుజనవాదం గెలవకపోతే ప్రజాస్వామ్యం ప్రశ్నార్ధకమే

**- ప్రజల ఆశీస్సులతో ప్రత్యామ్నాయ శక్తిగా "బీఎస్పీ"**
**- పెట్టుబడిదారులు కార్పొరేట్ వ్యక్తులకే కొమ్ముకాస్తున్న పార్టీలు బీఎస్పీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి : యెర్రా కామేష్**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మే.11/ అక్షరం న్యూస్:** బహుజనవాదం గెలవకపోతే ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకమేనని బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం మండలంలోని దంతేలబోర, నారాయణరావు పేట, సంగం, నాగరం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వారి బాగోగులను చూసుకుంటామంటూ ఆయా రాజకీయ పార్టీల నుంచి అభ్యర్థులు పోటీపడే వారిని , రాజకీయ వ్యవస్థలోకి పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులు ప్రవేశించి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు తమకు నచ్చిన నాయకుడిని ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించుకునే సంస్కృతిని సాంప్రదాయాన్ని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలతోపాటు వారికి కామ్రేడ్లు కూడా వంత పాడుతూ ముందుకు సాగడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరీ ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బహుజన వాదం బలంగా వినిపించినందుకే అగ్రవర్ణ ఆధిపత్య పార్టీలు, వ్యక్తులు తమ తమ వ్యక్తిగత వైరాలను పక్కకు పెట్టి పార్టీ సిద్ధాంతాలను సైతం తుంగలో తొక్కి లోపాయ కారికంగా ఒప్పందాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 90 శాతం ఉన్న అగ్రవర్ణ పేదలు, బీసీలు, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలు తమకు ఓటు వేసే యంత్రాలు గానే చూస్తూ ప్రధాన రాజకీయ పార్టీలు మనుగడ సాగిస్తున్నాయని ఆరోపించారు. ఎప్పుడైతే బహుజన వాదం ప్రజల్లోకి వెళ్తుందో అప్పుడు మాత్రమే ప్రశ్నించే తత్వం మొదలవుతుందని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ప్రజాసేవను ఏ మాత్రం నమ్ముకోకుండా డబ్బు పరపతి ఆధారంగా ఆయా వ్యక్తులకు టికెట్లు ఇచ్చారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం అంటే డబ్బున్న వారికి ఒక హక్కుగా మారిపోయిందని అన్నారు. ఈ విధానాన్ని రూపుమాపితే మాత్రమే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. డబ్బులతో అండబలంతో ఓటర్లను కొనుగోలు చేసి ఓట్లు వేయించుకోనాలనుకునే ప్రతీ ఒక్కరికి ఈ ఎన్నికల ద్వారా గుణపాఠం చెప్పాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా బీఎస్పీ బలపడుతోందని అన్నారు. ముక్కు, ముఖం తెలియని వాళ్ళకు, కనీసం ఇప్పటివరకు ముఖం కూడా చూడని వాళ్ళకు ఓటు వేయకుండా నియోజకవర్గ ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్న తన ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు . ఈకార్యక్రమంలో సాయి, నాగేశ్వరరావు, తాటిపాముల హరికృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని అధికారంలోకి రాకుండా చూడాలి





**- ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు : ఊకంటి గోపాలరావు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.11/ అక్షరం న్యూస్:** మతోన్మాద బిజెపి ని అధికారంలోకి రాకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఊకంటి గోపాలరావు అన్నారు.
ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి గెలుపుకై విస్తృత ప్రచారం నిర్వహించిన గోపాల్ రావు శనివారం పద్మావతి గని పై సాఫ్ట్ వర్క్ షాప్ ఆర్ సి హెచ్ పి మరియు రుద్రంపూర్ గౌతమ్ పూర్ ఏరియాలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ కాకుండా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు . మతోన్మాద బిజెపి పార్టీని అధికారంలోకి రాకుండా చూడాలని, బిజెపి పార్టీ రామ మందిరం పేరు చెప్పి రాజకీయం చేస్తుందని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి వేతనాలను పెంచే విధంగా కృషి చేస్తామని అన్నారు. సింగరేణి కార్మికులందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ గడిపల్లి కవిత , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకునూరి కనకరాజు, కొప్పారపు వీరబాబు, జేబీ శౌరి, బోరింగ్ శంకర్, గౌస్, ఎంపీటీసీ పరమేష్, నిమ్మల రాజు, తాండ్ర నాగబాబు, మట్టపర్తి రమేష్, ముక్కెర శ్రీనివాస్, ఉమర్, అజీస్ ఖాన్, ఆకునూరి సుప్రియ, నిరంజన్ రెడ్డి, దుర్గ రాశి సతీష్, శ్యామ్, పండు ,అజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్త వంశీకృష్ణ గెలుపునకు కృషి చేయాలి

**-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 11 అక్షరం న్యూస్:** ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గెలుపు కోసం కృషి చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుర్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రామగిరి మండలం ముస్త్యా ల గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నాయకుడే ఒక సేవకుడి లాగా పని చేస్తున్న తరుణంలో ప్రజలందరూ ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు. కన్నం ప్రవీణ్ కుమార్ అంబెడ్కర్ గ్రామ ప్రెసిడెంట్ బి సి నాయకులు గుండ్ల రాములు ఎనగందుల తిరుపతి అంబెడ్కర్ గ్రామ మాజీ ప్రెసిడెంట్ సుందిల్ల శంకర్ మాజీ ఉప సర్పంచ్ రాజు సాయి పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులను అభినందిన హెచ్‌సిఏ అధ్యక్షులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 11 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి జిల్లాకు సంబందించిన సమ్మర్ కోచింగ్ క్రీడాకారులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు హర్షణపల్లి జగన్ మోహన్ రావు అభినందించారు. ఏప్రిల్-20 నుండి మే-20 వరకు పెద్దపల్లి జిల్లా కి సంబంధించి సమ్మర్ కోచింగ్ క్యాంపు గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన విషయం విదితమే. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ ను వెలికి తీయడానికి ఈ క్యాంపులు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగమ రావు, క్యాంపు ఇంచార్జి డి.కిరణ్ కుమార్ యాదవ్, కోచ్ ఏం. సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

**- కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ :** చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీకి అపూర్వ ఆదరణ లభిస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకురాలు కొండా సంగీతా రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు చిత్తుగా ఓడటం ఖాయమన్నారు. మరోసారి ప్రజలంతా మోదీ సర్కారు ఏర్పాటుకు కృషి చేసి దేశాభివృద్ధిని కొనసాగించడంలో భాగం కావాలని భారతీయ జనతా పార్టీ నాయకురాలు కొండా సంగీతా రెడ్డి అన్నారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని గండిపేట్ మండలం పరిధిలోని నార్సింగి లోని ప్రెస్టీజ్ హై ఫీల్డ్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు బీజేపీలో చేరారు. వారికి కొండా సంగీతా రెడ్డి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ చతురత, సాహసోపేత నిర్ణయాలతో ఇవాళ భారతదేశంలో ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. మరోసారి ప్రజలంతా మోదీ సర్కారు ఏర్పాటుకు కృషి చేసి దేశాభివృద్ధిని కొనసాగించడంలో భాగం కావాలన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి బీజేపీ నాయకులు, కార్యకర్తల బలంతో విజయం సాదించబోతున్నారని, ఆయన గెలిచిన వెంటనే కార్యకర్తలకు మంచి సంక్షేమ పథకాలను అందిస్తారని సంగీతా రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ముఖ్యనాయకులు, కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు చిలుకూరి బీరప్ప, వేణు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.